# బ్రాహ్మణ జీవితం - బాబాతో సర్వ సంబంధాలను అనుభవం చేసుకునే జీవితం .... 14-10-87

మానసికంగా బలహీనంగా ఉన్నవారి మనస్సుని సంతోషంగా తయారుచేసే, సర్వ సంబంధాల యొక్క అనుభవం చేయించే ప్రియ బాప్‌దాదా అన్నారు -

ఈరోజు బాప్‌దాదా అనేక సార్లు కలయిక జరుపుకున్నవారు, అనేక కల్పాలుగా కలుసుకుంటున్న తన పిల్లలను మరలా కలుసుకునేటందుకు వచ్చారు. ఈ అలౌకిక, అవ్యక్త కలయిక భవిష్య స్వర్ణయుగంలో కూడా ఉండదు. కేవలం ఈ సమయానికి మరియు ఈ యుగానికి మాత్రమే ఉన్న వరదానం ఏమిటంటే తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక. అందువలన ఈ యుగం యొక్క పేరే సంగమయుగం అనగా కలుసుకునే యుగం. ఇటువంటి యుగంలో ఇటువంటి శ్రేష్ట కలయికను జరుపుకునే విశేష పాత్రధారి ఆత్మలు మీరు. బాప్‌దాదా కూడా కోట్లలో కొద్దిమంది అయిన శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మలను చూసి హర్షిస్తున్నారు మరియు స్మృతి ఇప్పిస్తున్నారు. ఆది నుండి అంతిమం వరకు ఎన్ని స్మృతులను ఇప్పించారు? గుర్తు చేసుకుంటే చాలా పెద్ద జాబితా వస్తుంది. ఎన్ని స్మృతులు ఇప్పించారంటే వాటి ద్వారా మీరందరు స్మృతి స్వరూపులు అయిపోయారు. స్మృతి స్వరూప ఆత్మలైన మీకు స్మృతిచిహ్నా రూపంగా భక్తిలో భక్తులు కూడా ప్రతి సమయం మిమ్మల్ని స్మరిస్తూ ఉంటారు. స్మృతి స్వరూప ఆత్మలైన మీ యొక్క ప్రతి కర్మ యొక్క విశేషతను స్మరణ చేస్తూ ఉంటారు. భక్తి యొక్క విశేషతయే స్మరణ అంటే కీర్తించటం.స్మరణ చేస్తూ చేస్తూ ఆనందంలో ఎంతగా పరవశించిపోతారు! వారికి కూడా అల్పకాలికంగా మరే ఇతర ధ్యాస ఉండదు. స్మరణ చేస్తూ చేస్తూ దానిలో మునిగిపోతారు అంటే లవలీనం అయిపోతారు.ఆ అల్పకాలిక అనుభవం కూడా ఆ ఆత్మలకు ఎంతో అతీతంగా మరియు అతి ప్రియంగా ఉంటుంది. ఇలా ఎందుకు జరుగుతుంది? వారు ఎవరినైతే స్మరణ చేస్తున్నారో ఆ ఆత్మలు స్వయం కూడా బాబా యొక్క స్నేహంలో సదా లవలీనంగా ఉన్నారు; బాబా నుండి లభించే సర్వ ప్రాప్తులలో సదా లీనమై ఉన్నారు. అందువలనే అటువంటి ఆత్మను స్మరించగానే ఆ భక్తులకి అల్పకాలికంగా వరదాని ఆత్మలైన మీ ద్వారా ఆ అనుభూతి ప్రాపిస్తుంది. మరి అయితే ఆలోచించండి! స్మరణ చేసే భక్తి ఆత్మలకే ఇంత అలౌకిక అనుభవం అవుతుంది అంటే స్మృతి స్వరూప, వరదాత, విదాత అయిన ఆత్మలకు ప్రత్యక్ష జీవితంలో ఎంత అనుభవం ప్రాప్తిస్తుంది! ఈ అనుభూతులతో సదా ముందుకి వెళ్తూ ఉండండి.

ప్రతి అడుగులో భిన్న భిన్న స్మృతి స్వరూపాన్ని అనుభవం చేస్కోండి. ఎటువంటి సమయం మరియు కర్మయో అటువంటి స్వరూపం యొక్క స్మృతిని ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకోండి. అమృతవేళ రోజుని ప్రారంభిస్తూ బాబాని కలుసుకుంటూ మాష్టర్ వరదాత అయ్యి వరదాత నుండి వరదానాన్ని తీసుకునే శ్రేష్ట ఆత్మను; స్వయంగా భాగ్యవిధాత ద్వారా భాగ్యాన్ని పొందే పదమాపద భాగ్యశాలి ఆత్మను అనే శ్రేష్ట స్వమానాలను స్మృతిలోకి తెచ్చుకోండి. సమయం వరదాని మరియు వరదాత, విధాత మీ వెంట ఉన్నారు. కనుక మాస్టర్ వరదానియై స్వయం కూడా సంపన్నంగా అవుతున్నాను మరియు ఇతరాత్మలకు కూడా వరదానాన్ని ఇచ్చే వరదాత ఆత్మను అనే స్మృతి స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. నేను ఉన్నదే అలా అని అనుకోకండి. భిన్న భిన్న

Created by Universal Document Converter

స్మృతి స్వరూపాలను సమయానుసారంగా అనుభవం చేసుకుంటే చాలా విచిత్ర సంతోషం. విచిత్ర ప్రాప్తుల యొక్క భండారాగా అయిపోతారు మరియు సదా పొందవలసినది ఏదో అది పొందాను అనే ప్రాప్తి గీతాన్ని స్వతహాగానే అనంతంగా పాడుతూ ఉంటారు. అదేవిధంగా భిన్న భిన్న సమయం మరియు కర్మ అనుసారంగా స్మృతి స్వరూపం యొక్క అనుభవం చేసుకుంటూ ఉండండి. మురళీ వింటే ఎంత నషా ఉంటుంది! సాధారణ రీతిగా, నియమానుసారం చెప్పేవారు చెప్తున్నారు మరియు వినేవారు వింటున్నారంటే అంత నషా అనుభవం అవ్వదు. నేను భగవంతుని విద్యార్థిని అనే స్మృతిని స్వరూపంలోకి తీసుకువచ్చి వినండి అప్పుడు అలౌకిక నషా అనుభవం అవుతుంది. అర్థమైందా!

భిన్న భిన్న సమయాలలో భిన్న భిన్న స్మృతి స్వరూపం యొక్క అనుభవంలో ఎంత నషా ఉంటుందో కదా! అదేవిధంగా రోజంతటి ప్రతి కర్మలో బాబా తోడు ఉన్నారు అనే స్మృతి స్వరూపమై నడవండి. ఒకొక్కసారి భగవంతుడిని సఖుడు లేదా సఖి రూపంలో, ఒకొక్కసారి జీవిత సహచరి రూపంలో, ఒకొక్కసారి భగవంతుని నా గారాభ బిడ్డ అనగా మొట్టమొదటి హక్కుదారుడు, వారసుడు అనే రూపంలో అనుభవం చేస్కోండి. ఎవరికైనా ఇటువంటి అందమైన మరియు చాలా యోగ్యమైన పిల్లవాడు ఉంటే ఆ తల్లితండ్రులకు ఎంత నషా ఉంటుంది! నా పిల్లవాడు కులదీపం, కులం పేరుని ప్రసిద్ధి చేసేవాడు అని అనుకుంటారు. అదేవిధంగా ఎవరికైతే భగవంతుడే బిడ్డగా అవుతాడో వారి పేరు ఎంత ప్రసిద్ధమవుతుంది! వారి కులానికి ఎంత కళ్యాణం జరుగుతుంది! ఎప్పుడైనా కానీ ప్రాపంచిక వాతావరణంతో లేదా భిన్న భిన్న సమస్యలతో స్వయానికి ఏ మాత్రం ఒంటరితనం లేదా ఉదాశీనత అనుభవం అయితే బాబాని ఇలా సుందరమైన బిడ్డగా చేసుకుని ఆడుకోండి లేదా సఖుడిగా చేసుకుని ఆడుకోండి. ఎప్పుడైనా అలసిపోతే తల్లి రూపంలో బాబా యొక్క ఒడిలో నిద్రపోండి, ఒడిలో ఇమిడిపోండి. ఎప్పుడైనా మానసికంగా బలహీనం అయితే సర్వశక్తివంతుని స్వరూపంతో మాస్టర్ సర్వశక్తివంతుడిని అనే స్మృతి రూపాన్ని అనుభవం చేసుకోండి. అప్పుడు మానసికంగా బలహీనంగా ఉన్న మీ మనస్సు సంతోషం అయిపోతుంది. ఈ విధంగా భిన్న భిన్న సమయాలలో భిన్న భిన్న సంబంధాలతో భిన్న భిన్న స్వరూపాల స్మృతి ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకోండి. అప్పుడు బాబా తోడు సదా స్వతహాగానే అనుభవం అవుతుంది మరియు ఈ సంగమయుగం యొక్క బ్రాహ్మణ జీవితం సదా అమూల్యంగా అనుభవం అవుతుంది.

మరో విషయం ఏమిటంటే సర్వ సంబంధాలను నిలుపుకోవటంలో ఇంతగా బిజీ అయిపోతే అప్పుడిక మాయకు వచ్చే అవకాశం కూడా ఉండదు. లౌకికంగా కూడా పెద్ద కుటుంబం ఉన్నవారు ఆ కుటుంబాన్ని సంభాళించటంలో ఎంత బిజీగా ఉంటారంటే వారికి ఇక ఏ విషయాలు గుర్తు ఉండవు. ఎందుకంటే వారి కుటుంబం చాలా పెద్దది కనుక. అదేవిధంగా బ్రాహ్మణాత్మలైన మీకు బాబాతో ప్రీతిని నిలుపుకునే ప్రభు కుటుంబం ఎంత పెద్దది! ప్రభు ప్రీతి అనే ఈ కుటుంబం నిద్రపోతున్నా కానీ నడిపించవలసి ఉంటుంది. మీది నిద్ర కాదు, యోగనిద్ర కదా! ఈ విధంగా యోగనిద్రలో ఉంటే నిద్రలో కూడా బాబాని కలుసుకోగలరు. యోగం అంటే కలయిక అని అర్థం. యోగనిద్ర అనగా అశరీరీ స్థితి యొక్క అనుభూతి. అంటే ఇది కూడా ప్రభు యొక్క ప్రీతి కదా! మీకు ఉన్నంత పెద్ద కుటుంబం మరెవ్వరికీ ఉండదు. ఒక్క సెకను కూడా మీకు ఖాళీ ఉండదు. ఎందుకంటే భక్తిలో భక్తుల రూపంలో కూడా పాటలు పాడుతూ ఉండేవారు. బాల్యలీలల తర్వాత ప్రభు సేవ

Created by Universal Document Converter

లభించావు కనుక బాగా లెక్కించి లెక్క మొత్తం తీసుకుంటాం.ఒకొక్క సెకను యొక్క లెక్కను తీసుకునేవాళ్ళం. అంటే కల్పమంతటి లెక్కతో చూస్తే ఈ చిన్న ఒక్క జన్మలో లెక్కను పూర్తి చేస్తున్నారు.5000 సం॥ల లెక్కతో ఈ చిన్న జన్మ కొన్ని రోజుల కిందే లెక్క కదా! ఇంత కొన్ని రోజుల్లో ఇంత పెద్ద సమయం యొక్క లెక్కను పూర్తి చేయాలి. అందువలనే శ్వాస శ్వాసలో స్మరణ చేయండి అని అంటారు. భక్తులు స్మరణ చేస్తారు, మీరు స్మృతి స్వరూపులు అవుతారు అయితే మీకు సెకను అయినా తీరిక ఉందా? మీది ఎంత పెద్ద కుటుంబం! ఇంత పెద్ద కుటుంబం ముందు చిన్న లౌకిక కుటుంబం ఆకర్షించదు మరియు సహజంగా, స్వతహాగానే దేహ సహితంగా దేహ సంబంధాలు, దేహ పదార్ధాలు లేదా ప్రాప్తులతో నష్టోమోహ, స్మృతి స్వరూపంగా అయిపోతారు. ఈ అంతిమ పేపరే మాలలోని నెంబర్‌వారీ మణిగా తయారు చేస్తుంది.

ఎప్పుడైతే అమృతవేళ నుండి యోగనిద్ర వరకు భిన్న భిన్న స్మృతి స్వరూపాల యొక్క అనుభవీగా అవుతారో ఆ చాలాకాలపు స్మృతి స్వరూపం యొక్క అనుభవం అంతిమంలో స్మృతి స్వరూపం అనే ప్రశ్నలో పాస్‌విత్‌ఆనర్‌గా తయారుచేస్తుంది. చాలా రమణీయ జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే జీవితంలో ప్రతి ఒక్క మానవుడు భిన్నతను కోరుకుంటాడు. కనుక ఇలా రోజంతటిలో భిన్న భిన్న సంబంధాలు, భిన్న భిన్న స్వరూపాల యొక్క విభిన్న అనుభవాలు చేసుకోండి. మామూలుగా ప్రపంచంలో కూడా - తండ్రి కావాలి కానీ తండ్రితో పాటు జీవిత సహచరి లేకపోతే పరిపూర్ణ జీవితంగా భావించరు. అదేవిధంగా సంతానం లేకపోయినా కానీ పరిపూర్ణ జీవితం అని అనరు. ప్రతి సంబంధం ఉంటేనే సంపన్న జీవితం అని భావిస్తారు. అదేవిధంగా ఈ బ్రాహ్మణ జీవితం భగవంతునితో సర్వ సంబంధాలను అనుభవం చేయించే సంపన్న జీవితం. ఏ ఒక్క సంబంధాన్ని లోటు చేసుకోకూడదు. భగవంతునితో ఒక్క సంబంధం అయినా తక్కువగా ఉంటే ఆ సంబంధంతో ఏదొక ఆత్మ తన వైపుకి ఆకర్షిస్తుంది. కొంతమంది పిల్లలు అప్పుడప్పుడు అంటున్నారు - బాబా అయితే తండ్రి రూపంలో ఉండనే ఉన్నారు కానీ సఖి, సఖుడు లేదా మిత్రుడు అనే సంబంధం కోసం ఆత్మలు కావాలి ఎందుకంటే బాబా పెద్దవారు కదా అని. కానీ పరమాత్మ సంబంధం మధ్యలో ఏ చిన్నపాటి ఆత్మ యొక్క సంబంధం కలిసినా కానీ సర్వ అనే మాట సమాప్తి అయిపోతుంది. మరియు శక్తిననుసరించి నిలువుకున్నవారి వరుసలోకి వచ్చేస్తారు. బ్రాహ్మణుల భాషలో ప్రతి మాట ముందు సర్వ అనే మాటవస్తుంది. ఎక్కడ సర్వ అనే మాట ఉంటుందో అక్కడ సంపన్నత ఉంటుంది. ఒకవేళ రెండు కళలు తక్కువ అయినా కానీ వేరే మాలలో మణిగా అయిపోతారు. అందువలన సర్వ సంబంధాల యొక్క సర్వ స్మృతి స్వరూపులుగా అవ్వండి. అర్ధమైందా? స్వయంగా భగవంతుడే సర్వ సంబంధాల యొక్క అవకాశాన్ని ఇస్తుంటే ఆ అవకాశాన్ని తీసుకోవాలి కదా! ఇటువంటి స్వర్ణిమ అవకాశాన్ని భగవంతుడు తప్ప, ఈ సమయంలో తప్ప మరెవ్వరూ ఏ సమయంలోను ఇవ్వలేరు. ఒకరే తండ్రిగా అవ్వాలి మరియు బిడ్డగా అవ్వాలి; ఇది అసలు జరుగుతుందా? కనుక ఇది బాబా ఒక్కరి మహిమ మరియు ఒకని మహానత. అందువలన సర్వ సంబంధాల యొక్క స్మృతి స్వరూపులుగా అవ్వాలి. దీనిలో ఆనందం ఉంది కదా! బ్రాహ్మణ జీవితం దేని కొరకు? ఆనందంలో లేదా సంతోషంలో ఉండేటందుకు. కనుక ఈ అలౌకిక ఆనందంలో ఉండండి. ఆనందకర జీవితాన్ని అనుభవం చేస్కోండి.

Created by Universal Document Converter